# ఇందిరమ్మ రాజ్యం తెస్తాం - రైతును రాజును చేస్తాం

## పాలేరు రిజర్వాయర్ నుండి సాగర్ నీరు విడుదల

### రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



బుధవారం పాలేరు రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేస్తున్న మంత్రి పొంగులేటి

**ఖమ్మం రూరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల్లో రెండు పంటలు పండించుకోవడానికి రెండు కాల్వలకు పుష్కలంగా, కావాల్సిన నీరు ఉన్నట్లు రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌తో కలిసి కూసుమంచి మండలం పాలేరు వద్ద పాలేరు రిజర్వాయర్ నుండి లెఫ్ట్ మెయిన్ కెనాల్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద 2.75లక్షల ఆయకట్టు, 37మండలాల పరిధిలో ఉందన్నారు. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో 1.25లక్షల ఎకరాల ఆయకట్టు ఉందని ఆయన తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంత నీటిని దూరదృష్టితో సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. భవిష్యత్తులో కృష్ణ బేసిన్‌లో నీటికి సమస్యలు వస్తే సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని సాగుకు ఇవ్వనున్నట్లు ఆయన అన్నారు. రూ.80కోట్ల వ్యయంతో ఏన్కూరు లింక్ కెనాల్ నిర్మాణం చేపట్టినట్లు, ఆగస్టు 15కల్లా పనులు పూర్తి చేసుకొని నీటిని విడుదలకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. వర్షాలు పడక శ్రీశైలం, నాగార్జునసాగర్‌లకు నీరు రాకపోతే, ప్రత్యామ్నాయంగా ఏన్కూరు లింక్ కెనాల్‌తో గోదావరి నీటిని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. దీనితో సుమారు 1.75లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు వందలాది మైనర్ ఇర్రిగేషన్ వనరులు, లంకాసాగర్‌లకు నీరు అందుతుందని, భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని దీన్ని చేపట్టినట్లు ఆయన అన్నారు. ఈనెల 15న ముఖ్యమంత్రి చేతుల మీదుగా సీతారామ ప్రాజెక్టును ప్రారంభించుకోబోతున్నామన్నారు. దేవుళ్ళ దీవించబట్టే ఇందిరమ్మ రాజ్యంలో రెండు పంటలకు సరిపడా నీరు వచ్చిందని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం తెస్తాం, రైతును రాజు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని, రైతు భరోసా అందించబోతున్నామని ఆయన అన్నారు. రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర అందిస్తున్నట్లు పంటలకు ఇన్సూరెన్స్ ప్రభుత్వంచే ఏర్పాట్లు చేస్తున్నట్లు సన్నవడ్లకు రూ.500ల బోనస్ అందించనున్నట్లు ఆయన అన్నారు. అనంతరం పాలేరు మినీ హైడల్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రం పనిచేయకపోవడంపై కారణాలు అడిగారు.

నీరు విడుదల అయ్యే సందర్భం లోగా కేంద్రంలో మరమ్మత్తులు ఉంటే పూర్తి చేసుకొని, ఉత్పత్తికి సిద్ధంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మినీ హైడల్ కేంద్రానికి సంబంధించి వివరాలతో సమగ్ర నివేదిక వెంటనే సమర్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్, ఇఇ వెంకటేశ్వరరావు, హైడల్ స్టేషన్ ఏడిఇ పద్మజ, ఏఇ అఖిల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సస్పెన్షన్ అన్యాయం.. కండక్టర్‌కు అండగా తోటి ఉద్యోగుల ఆందోళన

## బస్టాండ్‌లో నిలిచిన బస్సులు



బుధవారం జనగామ డిపోవద్ద ఆందోళన నిర్వహిస్తున్న ఉద్యోగులు

**జనగామ టౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త :** గర్భిణీ మహిళకు కండక్టర్ సీటు ఆపినందుకు ప్రయాణీకులతో తలెత్తిన వివాదం చివరకు సదరు కండక్టర్‌ను సస్పెండ్ చేసే వరకు వచ్చింది. దీంతో కండక్టర్ భూక్యశంకర్‌కు మద్దతుగా తోటి ఉద్యోగులు బస్‌డిపోలో విధులను బహిష్కరించి ధర్నాకు పూనుకున్న సంఘటన జనగామ జిల్లాకేంద్రంలోని బస్టాండ్‌లో బుధవారం నెలకొంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఈనెల 1వ తేదీన జనగామ ఆర్‌టీసీ డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సు హన్మకొండ నుంచి ఉప్పల్‌కు వెళ్లుతుంది. ఈ క్రమంలో దేవన్నపేట గ్రామానికి చెందిన అఖిల అనే మహిళ ఉప్పల్ వెళ్లేందుకు గాను హన్మకొండ బస్టాండ్‌లో బస్సుఎక్కి కండక్టర్ సీటువెనుకాల కూర్చోగా ఈమె పక్కనే మరోక మహిళ ఒక చిన్నబాబుతో కూర్చున్నట్లు తెలిసింది. బస్సు కాజిపేట స్టేజీవద్దకు రాగానే అక్కడ గర్భవతితో ఉన్న మరో మహిళ బస్సు ఎక్కి నిలబడి ఉండగా బస్సులో ఉన్న ప్రయాణీకులు మహిళ గర్భవతితో ఉన్నదని తెలుపడంతో కండక్టర్ శంకర్ కూడా లేవమనడంతో ఇద్దరి మధ్య జరిగిన వాగ్వాదం అనంతరం బస్సును నిలిపివేయించిన మహిళ అఖిల మడికొండ వద్ద కండక్టర్ ఫోటోలు, బస్‌నెంబర్ ఫోటోలు తీసి ఈవిషయమై ట్విటర్‌లో ఆర్‌టీసీ ఎండి సజ్జన్నార్‌కు పోస్టుచేసినట్లు తెలిసింది. దీంతో ఎండి ఆదేశాల మేరకు జనగామ డీఎం రెండురోజుల క్రితం అఖిలను జనగామ డిపోకు పిలిపించి జరిగిన విషయమై రాతపూర్వకంగా తీసుకుని మంగళవారం రాత్రి కండక్టర్ భూక్యశంకర్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. దీంతో ఎలాంటి విచారణ లేకుండా మహిళ ఇచ్చిన పిర్యాదుపై సస్పెండ్ చేయడం సరైంది కాదని బాధిత కండక్టర్ శంకర్ తన భార్యాపిల్లలతో కలిసి బుధవారం టీఎంయు జనగామ ఆర్‌టీసీ డిపోసెక్రటరీ వీఎస్‌ఆర్.రెడ్డి, ఎస్‌డబ్ల్యుఎఫ్ జనగామ డిపో యూనియన్ అధ్యక్షులు ఎనగందుల సతీష్ ఆధ్వర్యంలో ఆర్‌టీసీ డిపో మెయిన్‌గేట్‌ముందు ధర్నాకు దిగడంతో బస్టాండ్‌లోని బస్సులు అన్ని ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. దీంతో ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. కాగా, ధర్నా విషయం తెలిసిన వరంగల్ రీజినల్ మేనేజర్ సంఘటన స్థలానికిచేరుకుని కార్మికులతో చర్చించి 15రోజుల్లో సస్పెన్షన్ ఎత్తివేసి ఇదే డిపోలో తిరిగి పోస్టింగ్ ఇస్తాం అని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. దీంతో బస్సులు యధావిధిగా అన్నిరూట్లలో బయలుదేరాయి.

# చేనేతకు పునరుజ్జీవం కల్పించడం మా బాధ్యత: సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు7:** జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా నేతన్నలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నాటి స్వాతంత్ర్య సంగ్రామంలో ఒక సాధనమైన చేనేత నేటి తెలంగాణ పునర్నిర్మాణంలోనూ ప్రధానంగా నిలిచిందని పేర్కొన్నారు. చేనేతకు పునరుజ్జీవనం కల్పించడానికి ప్రజా ప్రభుత్వం బాధ్యత వహిస్తుందన్నారు. మహిళా శక్తి గ్రూప్‌లు,ప్రభుత్వ శాఖల ద్వారా చేనేతను ప్రోత్సహించే కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. 'నిండైన భారతీయతకు నిజమైన అందాన్ని ఇచ్చే చేనేత వస్త్రాలను ధరిద్దాం, నేతన్నలకు ప్రోత్సాహాన్ని అందిద్దాం, నేతన్నలకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు' అంటూ తెలంగాణ కాంగ్రెస్ ఎక్స్ హ్యాండిల్ ట్వీట్ చేసింది.

# మాదిగ ఉపకులాల మధ్య సమానత్వం తీసుకురావాలి

## కమిటీ వేసుకుని నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి ఇస్తాం

### మంత్రి దామోదర రాజనర్సింహ్మా



**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వెల్లడించిన నేపథ్యంలో బుధవారం మాదిగ ఉప కులాల నేతలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ అధ్యక్షత వహించారు. సమావేశానికి ఎమ్మెల్యేలు లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, శామ్యూల్, వీరేశం, యాదయ్య, ప్రొ.మల్లేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ మాదిగ ఉప కులాలకు విద్య, ఉద్యోగాల్లో వారి జనాభా ప్రకారం సమాన అవకాశాలు రావాలన్నారు. సుప్రీం కోర్టు వర్గీకరణ విషయంలో రాష్ట్రాలు అమలు చేసుకునే స్వాతంత్ర్యం ఇచ్చింది కానీ, అమలు చేయాలని ఆదేశించలేదన్నారు. సుప్రీం తీర్పు నేపథ్యంలో ఇద్దరు ముగ్గురు లాయర్లు, ప్రజాప్రతినిధులు, సంఘాల నేతలు, ప్రొఫెసర్లతో ఒక కమిటీ వేసుకుని ముందుకు పోవాలని సూచించారు. అంతేకాకుండా గతంలో జరిగిన వర్గీకరణ ఇప్పుడున్న తెలంగాణకు వర్తిస్తుందా లేదా అని ఆలోచించాలన్నారు. కుల గణన చేయడం జాతికి నాయకత్వం వహిస్తున్న వారితో కమిటీ వేసుకుని వచ్చిన సారాంశాన్ని సీఎం రేవంత్‌కు నివేదిక రూపంలో అందజేయాలన్నారు. విద్య, ఉద్యోగాల ద్వారా కేవలం 15 శాతం మందికి అవకాశాలు దక్కుతాయనీ, మిగతా వరు ఆర్థి కంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వమే యాభై శాతం సబ్సిడీతో లోన్లు ఇచ్చేవిధంగా చూస్తామన్నారు. ప్రతీ మనిషి సిద్ధాంతపరులం కావాలనీ, సంస్కారవంతులు కావాలనీ, అప్పుడే జాతి బాగు పడుతుందన్నారు.

## మంత్రి తుమ్మలతో జీఆర్‌ఎంబి చైర్మన్ సిన్హా భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చైర్మన్ ఎంకే సిన్హా భేటీ అయ్యారు. బుధవారం హైదరాబాద్‌లోని మంత్రి తుమ్మల నివాసంలో భేటీ అయిన సిన్హా సాగునీటి ప్రాజెక్టులు నీటి కేటాయింపులపై చర్చించారు. భద్రాద్రి జిల్లాలో భారీ వర్షాలకు తెగిన పెద్దవాగు ప్రాజెక్టు రీ డిజైన్‌తో పాటు మూడు గేట్లు నుంచి ఆరు గేట్లకు పెంచి 80వేల క్యూసెక్కుల ద్వారా నీరు విడుదలయ్యేలా పునర్నిర్మాణంచేయాలని కోరారు. అలాగే, గోదావరి జలాల్లో తెలంగాణ నీటివాటా హక్కులు కాపాడాలనీ, రాష్ట్ర వాటా హక్కులు కాపాడాలని రాష్ట్ర వాటాకు ఇబ్బందులు లేకుండా కేటాయింపులు అమలు చేయాలనీ, ఇరు రాష్ట్రాలకు ఎలాంటి నీటిసమస్యలు లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఏటా భారీగా గోదావరిజలాల వృధాఅవుతున్నాయనీ, అలా కాకుండా తెలంగాణ వినియోగించుకునేలా ఎలాంటికార్యాచరణ చేపట్టవచ్చనే అంశాలపై చర్చించారు.

# వన్డే సిరీస్ శ్రీలంక కైవసం

## 110 పరుగుల తేడాతో టీమిండియా ఓటమి



**కొలంబో,ఆగస్టు 8:** భారత్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌ను 2-0తో సొంతంచేసుకుని శ్రీలంక క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. 27 ఏళ్ల తర్వాత ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లో భారత్‌ను ఓడించింది. 1997లో అర్జున రణతుంగ ఆధ్వర్యంలో శ్రీలంక 3-0తో టీమిండియాను అప్పట్లో ఓడించింది. బుధవారం జరిగిన మూడో వన్డేలో 110 పరుగుల తేడాతో గెలిచి ఈ ఫీట్ సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 248 పరుగులు చేస్తే భారత్ 26.1 ఓవర్లలో 138 పరుగులకు ఆలౌట్ అయింది. స్పిన్ ఉచ్చులో భారత్‌పడింది. పొట్టిసిరీస్‌లో శ్రీలంకను వణికించిన భారత్ జట్టు వన్డే సిరీస్‌లో తేలిపోయింది. వరుసగా రెండో మ్యాచ్‌లోకూడా ఓటమి చవిచూసింది. తొలి మ్యాచ్ ఇరువురుసమాన స్కోరుచేయడంతో టైగా ముగిసింది. ఇతరత్రా రెండు మ్యాచ్‌లు శ్రీలంక గెలుచుకోవడంతో శ్రీలంక సిరీస్‌ను కైవసం చేసుకుంది. ప్రపంచ శ్రేణి బాట్లర్లతోకూడిన భారత్ లంక స్పిన్నర్ల ధాటికికుదేలైంది. దునిత్ వెల్లలాగే 27 పరుగులిచ్చి ఏకంగా ఐదు వికెట్లు తీసాడు. రోహిత్‌సేన దీనితోమరోసారి పరాభవం ఏర్పడింది. దాంతో చరిత అసలంక నేతృత్వంలోని లంక 2-1 తేడాతో వన్డే సిరీస్ కైవసంచేసుకుంది. చివరిదైన మూడో వన్డేలో భారత బౌలర్లు శ్రీలంకను అద్భుతంగా కట్టడిచేసారు. అరంగేట్రం వీరుడు రియాన్‌పరాగ్ 54 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసాడు.

ఓపె నర్లు అవిష్క ఫెర్నాండో 94, పథుం నపిశాంక 45లు మంచి ఆరంభం ఇచ్చినా మిడిలార్డర్ చేతులేఎత్తేసింది. చివరిలో కుశాల్‌మెండిస్ 59, కమింద్‌మెండిస్ 23 నాటౌట్‌గా నిలిచారుజ. దాంతో శ్రీలంక పోరాడే స్కోరును చేసింది. భారత బౌలర్లలో రియాన్ పరాగ్3, కుల్దీప్ యాదవ్, సిరాజ్, అక్షర్‌పటేల్, వాషింగ్టన్ సుందర్‌లు తలో వికెట్ తీసారు.

# రుణ మాఫీలో చేతి వాటం

## 121 సంఘాల్లో అక్రమాలు

## 16 మంది సిఇఒ, కార్యదర్శుల సస్పెన్షన్

## 105 మందికి షోకాజ్ నోటీసులు

### అక్రమాలకు అడ్డగా సహకార సంఘాలు, బ్యాంకులు

### చర్యలకు ఉపక్రమించిన రాష్ట్ర సర్కార్

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** వ్యవసాయ రుణ మాఫీ ప్రక్రియలో అక్రమాలు, లోటుపాట్లు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణ మాఫీ పథకంతో అధికారులు చేసిన తప్పిదాలు, అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. పలు ప్రాథమిక వ్యవసాయ, సహకార పరపతి సంఘాలు (పీఏసీఎస్), బ్యాంకుల్లో రుణ మాఫీ సొమ్ములు పక్కదారి పట్టించినట్లు వెల్లడైంది. రాష్ట్రంలోని 121 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలోన ఈ అక్రమాలు జరిగినట్లు సహకార శాఖ విచారణలో వెల్లడైంది. దీంతో 16 సంఘాలకు చెందిన సిఇఒ, కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా మరో 105 సంఘాలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వీటితో పాటు వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకునేందుకు ఉపక్రమించింది. కాగా రాష్ట్రంలోని పలు సంఘాల్లో పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సహకార సంఘాల్లో రైతులు పంట రుణాలు తీసుకున్నారు. అయితే రుణం తీసుకున్న రైతుల స్థానంలో వేరే వారి పేర్లు ఉండటం, ఆధార్ కార్డు నెంబర్లు ఒకరికి బదులు మరొకరివి నమోదు చేయడం జరిగినట్లు తెలుస్తోంది. అలాగే వివిధ సొసైటీల్లో 2009లోనే మూసివేసిన రైతుల ఖాతాలో మళ్లీ అప్పు ఉన్నట్లు చూపించారు. అసలు ఎలాంటి అప్పు తీసుకోని వారి పేరు మీద సైతం ఎంతో కొంత అప్పు ఉన్నట్లు చూపించి కోట్లాది రూపాయలను పక్కదారి పట్టించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన 2018 డిసెంబరు 12 నుండి 2023 డిసెంబరు 9వ తేదీ మధ్య కాలంలో తీసుకున్న రుణాలకు మాత్రమే మాఫీ వర్తించనుండగా, కొన్ని చోట్ల వాటికి సంబంధం లేకుండా మాఫీకి సంబంధించిన అర్హత ఉన్నట్లు జాబితాలు పంపించారు. వీరందరికీ రుణాలు మఫీకి క్లైమ్ చేశారు.

మరికొన్ని సంఘాల్లో కార్యదర్శులు అసలు, వడీని తప్పుగా లెక్కించి ఎక్కువ మొత్తాలకు మాఫీ చేసే ప్రయత్నం చేశారు. ఇంకొన్ని చోట్ల రైతులకు తెలియ కుండానే వారి పేర్ల రుణాలు తీసుకోవడమే కాకుండా ప్రభుత్వం అమలు చేసిన పంట రుణాల మాఫీ పథకంలో వాటిని రద్దు చేసి చేతి వాటానికి పాల్పడ్డారు. పలు చోట్ల వీటిపై గ్రీవన్ సెల్స్‌కు ఫిర్యాదులు రావడంతో రున మాఫీ అక్రమాల బాగోతాలు వెలుగులోకి వస్తున్నాయి. అంతేకా కుండా క్రాప్ రుణాలు తీసుకున్న పలువురు రైతులు వాటిని చెల్లించినప్పటికీ రికార్డుల్లో నమోదు చేయకుండా పెండింగ్‌లో పెటారు. అటువంటి వాటిని రుణ మాఫీలో రద్దు చేశారు. అయితే వీటన్నింటినీ సాంకేతిక లోపం వల్లే ఇవన్నీ జరిగినట్లు అధికారులు చెబుతుండటం విశేషం.

# రికార్డు స్థాయిలో స్వచ్ఛ- పచ్చదనం పనులు

**హైదరాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. గత మూడు రోజులుగా కొసాగుతున్న ఈన కార్యక్రమంలో ఇప్పటి వరకు లక్షల సంఖ్యలో మొక్కలు నాటారు. సోమవారం స్వచ్ఛదనం- పచ్ఛదంన ప్రారంభం కాగా బుధవారం సాయంత్రం వరకు 25.55లక్షల మెక్కలు నాటారు. 29, 102 కిలోమీటర్ల రహదారులలను శుభ్రపరిచారు. 18,599 కిలోమీటర్ల డ్రైనేజీ శుద్ధి చేశారు. 50వేల ప్రభుత్వ స్థలాలు కార్యలయాల్లో పారిశుధ్య నిర్వహణ చేపట్టారు. నీళ్ల నిలవకుండా 11.876 లోతట్టు ప్రాంతాలను చదును చేశారు.

మొదటి మూడు రోజుల్లోనే రికార్డు స్థాయిలో పనులు పూర్తవ్వగా మరో రెండు రోజులు పాటు ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

# ఒక్కొక్క కార్పొరేట్ కంపెనీ ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకోవాలి

## మంత్రి సీతక్క.. సంసిద్ధత వ్యక్తం చేసిన ఐటి కంపెనీలు

**హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాతవార్త:** వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం కార్పోరేటర్ కంపెనీలు తమ వంతు సహకారం అందించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. చివరి వరుసలలో ఉన్న వారి అభివృద్ధి కోసం సామాజిక బాధ్యతగా కంపెనీలు ముందుకు రావాలని కోరారు. ఒక్కో కార్పోరేట్ కంపెనీ ఒక్కో గ్రామాన్ని దత్తత ఈసుకుని అభివృద్ధి పరచాలన్నారు. హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో మంత్రి సీతక్క సెర్ప్ సిఈఓ దివ్యాదేవరాజన్, ములుగు కలెక్టర్ దివాకర్‌లతో ఐటి దిగ్గ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్, క్వాల్కమ్స్, బోష్, గ్రాన్యూల్ ఇండియా, టిసిఎస్, ఉషా, నిర్మాణ సంస్థలతో బుధవారం భేటి అయ్యారు.

# దేశ ఆర్థిక వ్యవస్థలో గనుల పాత్ర కీలకం

## కేంద్రగనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

### వచ్చే యేడాది ఏడు ఉత్తమ సంస్థలకు, ఏడు స్టార్ రేటింగ్ అందిస్తామని వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** దేశ ఆర్థికాభివృద్ధిలో గనుల రంగం పోషిస్తున్న పాత్ర కీలకమైందని రానున్న రోజుల్లో దేశం గనుల రంగంలో స్వయం సమృద్ధి సాధించే దిశగా మరింత కృషి జరగాలని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలో ఎక్కువ సంఖ్యలో ఉపాధి కల్పిస్తున్నది మైనంగ్ పరిశ్రమ అన్నారు. బుధవారం ఢిల్లీలోని అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో దేశ వ్యాప్తంగా అత్యున్నత ప్రమాణాలతో సుస్థిరాభివృద్ధి నిబంధనలకు అనుగుణంగామైనింగ్ చేస్తున్న 68 సంస్థలకు కేంద్ర మంత్రి 5స్టార్ అవార్డుల ప్రధాన చేశారు. ఈ అవార్డులు అందుకున్న వారితో, తెలంగాణ నుంచి 5, ఆంధ్రప్రదేశ్ నుంచి 5మైనింగ్ సంస్థలున్నాయి. అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ అవార్డులు పొందిన వారందరీ హృదయపూర్వకంగా అభినందనీయమన్నారు. మైనింగ్ రంగంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు, పర్యావరణాన్ని కాపాడేందుకు పనిచేస్తున్న వారందరీ అభినం దనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం బాధ్యతన్నారు. ఈ అవా ర్డులు, మైనింగ్ రంగంలో చేస్తున్న కృషిని ప్రోత్సహిం చడానికేనని అన్నారు. ఈ వ్యవస్థను మరింత పటిష్టచేసేందుకు ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ హైదరాబాద్‌లో ఓ వర్క్‌షాప్ నిర్వహించాలని గుర్తుచేసిన కేంద్ర, ఈ కార్యక్రమంలో మైనింగ్ పరిశ్రమల ప్రతినిధులు ఇచ్చిన సూచనలు ఆధారంగా కొత్త నిబంధనను నిర్దేశించుకుని ముందకెళ్తున్నామన్నారు. మైనింగ్ రంగం, మంత్రిత్వశాఖ సమన్వయంతో పనిచేస్తూ దేశాభివృద్ధితో భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశంలో అపారమైన ఖనిజ సామర్థ్య ఉందని, దీన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆలోచన ప్రకారం, భారతదేశం ఈ రంగంలో స్వయం సమృద్ధిని సాధించాల్సిన అవసరం ఉందన్నారు.

# గైడ్‌కాస్ట్‌లో 2వ ఎపిసోడ్‌ను రిలీజ్ చేసిన నారాయణ

**హైదరాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించిన నారాయణ, గైడ్‌కాస్ట్‌లోని రెండవ ఎపిసోడ్‌ను యూట్యూబ్ వేదికగా విడుదల చేసింది. ఈ గైడ్‌కాస్ట్‌లో పిల్లల స్నేహాల విషయంలో తల్లి దండ్రుల పాత్ర? గొప్ప స్నేహాలు పెంపొందించడంపై తల్లిదండ్రులు ఎలా సహాయం చేయవచ్చు? అనే అంశాలపై చర్చించడం జరిగింది. ఈ గైడ్‌కాస్ట్‌లో ప్రముఖ సైకాలజీ నిపుణురాలు విజయలక్ష్మి తమ విలువైన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా విజయలక్షి మాట్లాడుతూ పిల్లల జీవితంలో స్నేహం పాత్రను సవివరంగా వివరించారు. స్నేహం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో చాలా కీలకమైంది. తల్లిదండ్రులు తరువాత స్నేహితుల ప్రభావమే అధికంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. స్నేహంలో చాలా భావోద్వేగాలు ఇమిడి ఉంటాయన్నారు. కౌమారదశలో భావోద్వేగాలు తీవ్రత అధికంగా ఉంటుందన్నారు. యుక్తవయస్సు వచ్చే సరికి స్నేహబంధాలతో పాటు తోటి వారితోనూ సత్సంబంధాలు కలిగి ఉండటం తెలుసుకుంటారు. కొంత మంది పిల్లలు చాలా సులభంగా స్నేహితులను ఆకర్షిస్తారు. అయితే కొందరు మాత్రం స్నేహితులను సంపాదించుకోవటంలో కష్టపడుతుంటారు. పెరిగిన వాతావరణం, కుటుంబ నేపథ్యంలో, వ్యక్తిత్వం వంటి అనేక కారణాలు ఉండవచ్చు. మొదల స్నేహం అనేది అవసరం ప్రాతిపదికన ఏర్పడిన సమయంలో గడిచే కొద్ది నమ్మకం ప్రాతిపదికన దీర్ఘకాలం కొనసాగుతుందని పేర్కొన్నారు. కేవలం అవసరాల కోసం ఏర్పడిన స్నేహం కొద్ది రోజుల్లోనే మసకబారుతుందన్నారు. నమ్మకం విచ్ఛిన్నమైన సందర్భాలలో స్నేహం బంధం కొనసాగకపోవచ్చు. విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొదించడానికి నారాయణ దిశా కార్యక్రమాన్ని ప్రారంభించింది. 2017లో విజయ లక్ష్మి ఎంపె సైకాలజీ ఆధ్వర్యంలో మొదలైన ఈ కార్యక్రమం గణనీయమైన సేవలు అందిస్తోంది. 100 మందికిపైగామ మనస్తత్వవేత్తలతో 283 పాఠశాలలు, 279 కళాశాలల్లో దిశ సేవలు అందించింది. సంవత్సరానికి 3500 లకు పైగా విద్యార్థులతో ముఖాముఖీ చర్చలు నిర్వహించింది. గత సంవత్సరం 3,00,000 మంది విద్యార్థులకు మద్దతుగా నిలిచిందని. సుమారు 15,000 మందికి వ్యక్తిగతంగా సేవలు అందించారని నారాయణగ్రూప్ మేనేజింగ్ డైరక్టర్లు డా.పి. సింధూరనారాయణ, శరణి నారాయణలు తెలిపారు.

# 15న సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవం

## హాజరుకానున్న సీఎం రేవంత్ రెడ్డి

### కార్యక్రమ పర్యవేక్షణకు నోడల్ అధికారి

### వైరాలో భారీ బహిరంగ సభ

### నీటి పారుదల శాఖ అధికారుల సమీక్షలో మంత్రి ఉత్తమ్ వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో నిర్మించిన సీతారామ ప్రాజెక్టును ఈనెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈమేరకు బుధవారం ప్రాజెక్టు ప్రారంభోత్సవ ఏర్పాట్లపై ఆశాఖ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 15న రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం హెలికాప్టర్ ద్వారా నేరుగా ఖమ్మం జిల్లా వైరాకు చేరుకుంటారని తెలిపారు. అక్కడే భోజనాలు పూర్తి చేసుకుని అనంతరం వైరాలో జరుగనున్న భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారనీ ఆయన చెప్పారు. ప్రాజెక్ట్ రెండో పంప్ హౌస్ నుంచి ఈ ప్రాజెక్టును సీఎం ప్రారంభిస్తారని వెల్లడించారు. మొత్తం ఈ కార్యక్రమ పర్యవేక్షణకు గాను ప్రత్యేక అధికారిని నియమించనున్నామనీ తెలిపారు. తిరిగి అదేరోజు సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకుని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గవర్నర్ ఆనవాయితీగా ఏర్పాటు చేసే తేనీటి విందులో సీఎం రేవంత్ పాల్గొంటారని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

# బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి: ఆర్.కృష్ణయ్య



ఢిల్లీలోని అంబేడ్కర్ విగ్రహం నిరసన తెలుపు తున్న ఆర్.కృష్ణయ్య, మల్లురవి, విహెచ్ తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 7,ప్రభాతవార్త:** కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలల్లో బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో ఖాళీగా ఉన్న 16లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని బిసిసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం ఢీల్లీలోని ఆంధ్ర భవన్ వద్ద అంబేడ్కర్ విగ్రహందగ్గర బిసి ఉద్యోగులు, నాయకులు నిరసన చేపట్టారు. ఈనిరసన కార్యక్రమానికి ఆర్.కృష్ణయ్యతోపాటు కాంగ్రెస్ ఎంపి మల్లురవి, మాజీ ఎంపి విహను మంతరావులు హాజరై మాట్లాడారు. ఈసం దర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ బిల్లు పెడతామన్నారు. ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన ,రాజ్యాంగ పరమైన, న్యాయపరమైన అవరోదాలు ,అడ్డంకులు ఏమీ లేవన్నారు. రాజ్యాంగ బద్ధమైన మండల్ కమిషన్ బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిపార్స్ చేసిందని అయినప్పటి కేంద్రప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గుజ్జకృష్ణ, గుజ్జసత్యం, గవ్వలభరత్ కుమార్, గొరిగే మల్లేష్, నీల వెంకటేష్, హనుమంత్ ముదిరాజ్, వేముల రామకృష్ణ, పద్మలత తదితరులు పాల్గొన్నారు.

